జైత్ర
మల్టీ స్పెషాలిటీ
హాస్పిటల్

PRGI NO: APTEL/26/A7657

# జ్యోతి శ్వేత

JYYOTHI SHWETHA

దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ ॥ సంపుటి:1 ॥ సంచిక: 16 ॥ బుధవారం ॥ 30-9-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

30 సెప్టెంబర్ 2026 - బుధవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:09 సూర్యాస్తమయం - సా. 6:02 తిథి చవితి మ. 2:54 వరకు తరువాత పంచమి సంస్కృత వారం సౌమ్య వాసరః నక్షత్రం భరణి ఉ. 7:35 వరకు తరువాత రోహిణి యోగం వజ్ర రా. 12:15o వరకు కరణం భాలవ మ. 2:54 వరకు కౌలవ రా. 1:45o వరకు వర్జ్యం సా. 6:49 నుండి రా. 8:19 వరకు దుర్ముహూర్తం ఉ. 11:42 నుండి మ. 12:29 వరకు రాహుకాలం మ. 12:06 నుండి మ. 1:35 వరకు యమగండం ఉ. 7:38 నుండి ఉ. 9:07 వరకు గుళికాకాలం ఉ. 10:37 నుండి మ. 12:06 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:33 నుండి తె. 5:21 వరకు అమృత ఘడియలు తె. 3:46 నుండి తె. 5:16 వరకు అభిజిత్ ముహూర్తం లేదు గమనిక: "o" అనగా మరుసటి రోజున



# పల్లె పండుగ-3కు శ్రీకారం

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'పల్లె పండుగ-3' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.11,085 కోట్లతో పలు పనులను ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా ఈ కార్యక్రమం కీలకంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలు 2024 ఎన్నికల్లో వ్యక్తం చేసిన విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

## ఉదయగిరిలో ప్రారంభించిన బాబు, పవన్.. పునర్నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం: సీఎం



**ఉదయగిరి, సెప్టెంబర్ 29 :**

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర పునర్నిర్మాణం వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ-3 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 15,500 కిలోమీటర్ల బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అదనంగా రూ.2,700 కోట్లతో మరో 6,000 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో మెరుగైన రహదారులు, పారిశుధ్య సదుపాయాలు, తాగు నీటి వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ (మిగతా 2వ పేజీలో)



# గ్రామాల అభివృద్ధే ప్రగతికి పునాది

### పల్లె పండుగ--3తో కొత్త అభివృద్ధి యుగం
### ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలన
### గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుస్తాం
### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రగతికి పునాది అని, ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా ప్రతి గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరిలో నిర్వహించిన పల్లె పండుగ-3 కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్న ఆయన, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రహదారులు, తాగునీరు, వ్యవసాయం, ఉపాధి, పరిశుభ్రత, పర్యాటకం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి ద్వారా గ్రామాల రూపురేఖలు మార్చనున్నట్లు తెలిపారు.

**ఉదయగిరి, సెప్టెంబర్ 29 :**

గత రెండున్నరేళ్లలో గ్రామీణాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమాలు, జలధార పథకాలు, ఆర్థిక సంఘం నిధుల వినియోగం, పంచాయతీ వ్యవస్థ బలోపేతం వంటి చర్యలతో గ్రామాలకు కొత్త ఊపు తీసుకొచ్చామని చెప్పారు. ఒకప్పుడు కనీస అవసరాల కోసం కూడా నిధులు లేని పంచాయతీలు, ఇప్పుడు తమ అభివృద్ధి ప్రణాళికలను తామే రూపొందించుకునే స్థాయికి చేరుకున్నాయని వివరించారు. గత ఐదేళ్లలో జరిగిన పనులతో పోలిస్తే కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే గ్రామీణ రహదారుల నిర్మాణంలో గణనీయమైన పురోగతి సాధించిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, నీటి కుంటలు, మినీ గోకులాలు, పండ్ల (మిగతా 2వ పేజీలో)

# పేదలకు పట్టాభిషేకం

### బెజవాడలో 24 వేలకుపైగాకుటుంబాలకు ఇళ్ల పట్టాలు
### 617 ఎకరాల భూమికి యాజమాన్య హక్కులు
### సెప్టెంబర్ 30న చంద్రబాబు చేతుల మీదుగా పంపిణీ

విజయవాడ: ఎన్నో ఏళ్లుగా ఇల్లు ఉంది.. కానీ ఆ ఇంటిపై పూర్తి యాజమా న్య హక్కు లేదు. స్థలం తమదేనన్న భరోసా లేకపోవడంతో రుణాలు పొంద డం, ఆస్తిని చట్టబద్ధంగా వినియోగిం చుకోవడం వంటి అంశాల్లో పేద కుటుం బాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక అడుగు -2 వ పేజీలో..





# కొచ్చిలో లోకేష్‌కు ఘన స్వాగతం

### భారత్ దక్షిణ ప్రాంత అవకాశాలపై చర్చకు సిద్ధం
### ఇండియా టుడే దక్షిణ సదస్సులో పాల్గొననున్న లోకేష్
### తెలుగు ప్రవాసుల ఆత్మీయ స్వాగతం

ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కేరళలోని కొచ్చి నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆత్మీయ ఆహ్వానం తెలిపిన తెలుగు సంఘాల ప్రతినిధులు, అభిమానులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ భారత రాష్ట్రాల అభివృద్ధి అవకాశాలపై చర్చించేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు.

కొచ్చి, సెప్టెంబర్ 29 : ఇండియా టుడే ఆధ్వర్యంలో నిర్వహించనున్న దక్షిణ సదస్సులో పాల్గొనేందుకు మంత్రి లోకేష్ కొచ్చికి వెళ్లారు. ఈ సదస్సులో దక్షిణ భారత రాష్ట్రాల ఆర్థికాభివృద్ధి, సాంకేతిక రంగం, పెట్టుబడులు, విద్య, పారిశ్రామిక ప్రగతి వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరగనున్నాయి. దేశ అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాల పాత్రపై ప్రముఖులు తమ అభిప్రాయాలు వెల్లడించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశం దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన శక్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ రంగాల్లో ఉన్న అవకాశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణ, సాంకేతిక రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను కూడా ఈ వేదికపై వివరించే (మిగతా 2వ పేజీలో)

# సైబర్ స్టాకింగ్‌పై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

### భౌతిక వేధింపుల కంటే ఆన్‌లైన్ వేధింపులే అధికం
### మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ



**తిరుపతి, సెప్టెంబర్ 29 :**

సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో భౌతిక వేధింపుల కంటే ఆన్‌లైన్ వేధింపుల ఘటనలు ఎక్కువవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. మహిళలు, యువతులు సైబర్ స్టాకింగ్ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ నిర్వహించిన 'స్టాకింగ్ నివారణ' అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక మాధ్యమాలు, ఫోన్ కాల్స్, సందేశాల (మిగతా 2వ పేజీలో)

# విద్యుత్ రంగ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మంత్రి గొట్టిపాటి రవికుమార్

రాష్ట్రంలో విద్యుత్ మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తిరువూరు నియోజకవర్గంలోని ఎం.కొండూరులో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో రూ.94.97 కోట్ల వ్యయంతో నిర్మించిన 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడారు. - ఎం.కొండూరు, సెప్టెంబర్ 29 :



# నేటి రాశి ఫలాలు

**మేషం:** వృత్తి వ్యాపారాలలో కీలక నిర్ణయాలు అమలు పరుస్తారు. నూతన వ్యక్తుల పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగాలు మరింత అనుకూలంగా సాగుతాయి. కుటుంబ సభ్యుల నుండి శుభవార్తలు వింటారు. రాజకీయ వర్గాల వారి నుండి ఊహించని ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం:** స్థిరాస్తి ఒప్పందాలు వాయిదా పడతాయి. బంధుమిత్రులతో చిన్నపాటి వివాదాలు తప్పవు. చేపట్టిన పనుల్లో అవాంతరాలు ఉంటాయి. వ్యాపార ఉద్యోగాలు మందకొడిగా సాగుతాయి. ఆర్థిక ఇబ్బందులు వలన నూతన ఋణ ప్రయత్నాలు చేస్తారు. ఆరోగ్య విషయంలో వైద్య సంప్రదింపులు చేయవలసి వస్తుంది.

**మిథునం:** దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు ముందుకు సాగక చికాకులు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు పెరుగుతాయి. బంధుమిత్రులతో స్వల్ప వివాదాలు ఉంటాయి. ఆస్తి వ్యవహారంలో పెద్దల సలహాలు తీసుకుని ముందుకు సాగడం మంచిది.

**కర్కాటకం:** భూ సంబంధిత క్రయ విక్రయాలలో లాభాలు అందుకుంటారు. కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి ఉద్యోగాల్లో పదోన్నతులు పెరుగుతాయి. అధికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అవసరానికి ధన సహాయం అందుతుంది. చేపట్టిన వ్యవహారాలు సానుకూలమవుతాయి.

**సింహం:** ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ఇతరులపై మీ అభిప్రాయాన్ని మార్చుకోవడం మంచిది. వ్యాపారాలు, ఉద్యోగాలు నత్తనడకన సాగుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో ఆలోచనలు నిలకడగా ఉండవు. కుటుంబ వాతావరణం గందరగోళంగా ఉంటుంది.

**కన్య:** చిన్ననాటి విషయాలు గుర్తుకువస్తాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో మరింత పురోగతి సాధిస్తారు. గృహమున శుభకార్యాలు నిర్వహిస్తారు. బంధువుల ఆగమనం ఆనందం కలిగిస్తుంది. ఆకస్మిక ధనలాభ సూచనలు ఉన్నవి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి.

**తుల:** ఆధ్యాత్మక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపార ఉద్యోగాలు సామాన్యంగా సాగుతాయి. చిన్ననాటి మిత్రులతో అకారణ విభేదాలు కలుగుతాయి. చేపట్టిన వ్యవహారాలు ముందుకు సాగక నిరాశ పెరుగుతుంది. ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహపరుస్తాయి. శ్రమతో కానీ కొన్ని పనులు పూర్తి కావు.

**వృశ్చికం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. నూతన విషయాలపై ఆసక్తి పెరుగుతుంది. ఆకస్మిక ధన, వస్తులాభాలు పొందుతారు. దాయాదులతో భూవివాదాలు పరిష్కారమౌతాయి. చిన్ననాటి మిత్రులతో శుభకార్యాలలో పాల్గొంటారు.

**ధనస్సు:** చిన్ననాటి మిత్రుల కలయిక సంతోషాన్నిస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలు మరింత మెరుగ్గా ఉంటాయి. అనుకున్న పనులు అనుకున్న సమయానికి పూర్తి చేయగలుగుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు భవిష్యత్తుకు ఉపయోగపడతాయి. నిరుద్యోగులకు చాలాకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ముఖ్యమైన పనులు మందగిస్తాయి. ఆకస్మిక ప్రయాణ సూచనలు ఉన్నవి. కుటుంబ వ్యవహారాలలో ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో మాటపట్టింపులు ఉంటాయి. ఆరోగ్య విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. వ్యాపారాలు, ఉద్యోగాలు అంతంత మాత్రంగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలు వాయిదా వేయుట మంచిది. వ్యాపార పెట్టుబడుల విషయంలో పునరాలోచన చేయడం మంచిది. చేపట్టిన పనులలో అవాంతరాలు కలుగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి. ఇంటా బయట కొందరు మాటలు మానసికంగా బాధిస్తాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించాలి.

**మీనం:** ఉద్యోగాలలో మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. సన్నిహితులతో వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. అధికారుల నుండి ప్రశంసలు అందుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. శుభకార్యాల రీత్యా ఖర్చులు అధికమవుతాయి.



# పల్లె పండుగ-3కు శ్రీకారం చుట్టిన ఎన్డీయే

(మొదటి పేజీ తరువాయి)

శాఖ పనితీరును ప్రస్తావిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో శాఖ విశేష ఫలితాలు సాధించిందని చంద్రబాబు తెలిపారు. నిలిచిపోయిన నిధుల విడుదల, ఉద్యోగులకు పదోన్నతులు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి అంశాల్లో శాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతంతో గ్రామీణ పరిపాలన మరింత మెరుగుపడుతోందని అభిప్రాయపడ్డారు. ఉదయగిరి నియోజకవర్గానికి సంబంధించి పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రకటించారు. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ కాలువ పనులు, సోమశిల హైలెవల్ కెనాల్, రక్షణ ఉత్పత్తుల కేంద్రం, కనిగిరి ప్రాంత తాగునీటి సమస్య పరిష్కారం, వెలిగొండ ప్రాజెక్టు తదితర అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పన, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల బలోపేతం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు, నిపుణులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, పెట్టుబడుల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా రంగ పురోగతిపై సదస్సులో ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి దోహదపడే అంశాలపై విస్తృత అభిప్రాయ మార్పిడి జరిగే అవకాశం ఉంది. కొచ్చి పర్యటన సందర్భంగా మంత్రి లోకేష్‌తో పలువురు తెలుగు ప్రవాసులు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో పాటు రాష్ట్రంతో అనుబంధాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సదస్సు దక్షిణ భారత అభివృద్ధి అవకాశాలను మరింత ముందుకు తీసుకెళ్లే వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామాల అభివృద్ధే ప్రగతికి పునాది

(మొదటి పేజీ తరువాయి)

తోటల అభివృద్ధి వంటి కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో కూడా రహదారి అనుసంధానానికి ప్రాధాన్యత ఇస్తూ వందలాది గ్రామాలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పల్లె పండుగ--3 కింద రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన తెలిపారు. వేల కిలోమీటర్ల సీసీ, బీటీ రహదారులతో పాటు మినీ గోకులాలు, ఉద్యానవనాల అభివృద్ధి, డ్రెయినేజీ వ్యవస్థలు, గ్రామ పంచాయతీ భవనాలు, ప్రజా సదుపాయాల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో గ్రామీణాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని డొంక రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పంటలను మార్కెట్‌కు తరలించడంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రతి నియోజకవర్గంలో నమూనా ప్రాజెక్టుగా రహదారుల అభివృద్ధి చేపట్టి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రవాణా సదుపాయాలు కీలకమని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనుల నాణ్యతను ప్రజలే పర్యవేక్షించాలని, ఎక్కడైనా లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలు భాగస్వాములైతేనే గ్రామాల అభివృద్ధి మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. పల్లె పండుగ--3 గ్రామీణ ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# భారత్‌కు అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు 20 ఏళ్లు చాలు

**మిషన్ కర్మయోగి సదస్సులో చంద్రబాబు వ్యాఖ్యలు**

**సాంకేతికతతో సుపరిపాలన సాధ్యమన్న ముఖ్యమంత్రి**

**స్వర్ణాంధ్రప్రదేశ్--2047 లక్ష్యాన్ని పునరుద్ఘాటించిన సీఎం**

**విజయవాడ, సెప్టెంబర్ 29 :**

అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి అమెరికాకు శతాబ్ద కాలం, అనేక ఆసియా దేశాలకు ఆరు నుంచి ఏడు దశాబ్దాలు, చైనాకు సుమారు 45 సంవత్సరాలు పట్టిందని, అయితే నేటి భారత్‌కు ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి 20 ఏళ్లు సరిపోతాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సరైన నాయకత్వం, సాంకేతిక పరిజ్ఞానం, యువశక్తి సమన్వయంతో భారత్ వేగంగా అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలవగలదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన మిషన్ కర్మయోగి కార్యశాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన దేశ భవిష్యత్తు, పరిపాలనా సంస్కరణలపై విస్తృతంగా మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాభివృద్ధిలో దేశంలో తొలి స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ తరఫున ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీఎస్‌డీపీఎస్ కార్యనిర్వాహక సంచాలకుడు అలపర్తి వెంకటేశ్వరరావులకు ముఖ్యమంత్రి పురస్కారాలు అందజేశారు. ఇదే విభాగంలో రెండో, మూడో స్థానాల్లో నిలిచిన కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల ప్రతినిధులకు కూడా సత్కారం చేశారు. భారత్ ప్రస్తుతం చారిత్రాత్మక మలుపు వద్ద నిలిచిందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ యువతలో అపారమైన ఆశయాలు, సామర్థ్యాలు ఉన్నాయని, వాటిని సాకారం చేయడానికి పరిపాలనా వ్యవస్థలు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రెండు దశాబ్దాలు దేశ భవిష్యత్తును నిర్దేశించబోతున్నాయని వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితంలో గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, తాగునీటి కొరత ఉన్న రోజులను చూసిన తాను నేడు దేశంలో చోటుచేసుకున్న మార్పులను ప్రత్యక్షంగా గమనించానని గుర్తుచేశారు.

# సైబర్ స్టాకింగ్‌పై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా వేధించడం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, అనుమతి లేకుండా వ్యక్తిగత వివరాలను సేకరించడం వంటి ఘటనలు ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నంబర్‌ను నిరోధించిన తర్వాత కూడా కొత్త నంబర్ల ద్వారా పదేపదే సంప్రదించడం, సందేశాలు పంపడం కూడా వేధింపుల పరిధిలోకే వస్తుందని వివరించారు. మహిళలు తమ వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, వివరాలను అపరిచితులతో పంచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే బహుమతులు, నకిలీ సామాజిక మాధ్యమ ఖాతాలు, తమ ఫొటోలతో రూపొందించే తప్పుడు ఖాతాలు, వ్యక్తిగత చిత్రాల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని ఆమె పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే ఘటనలు పెరుగుతున్నందున మహిళలు ప్రతి అడుగులోనూ జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. వేధింపులకు గురైన సందర్భాల్లో సామాజిక ఒత్తిడి లేదా అపవాదుకు భయపడకుండా వెంటనే కుటుంబ సభ్యులకు, తల్లిదండ్రులకు లేదా నమ్మకమైన వ్యక్తులకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి ఫిర్యాదు చేస్తే తీవ్ర పరిణామాలను నివారించవచ్చని చెప్పారు. మహిళలకు చట్టం కల్పించిన హక్కులు, రక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో మహిళా పోలీసు అధికారిని కోరే హక్కు ప్రతి మహిళకు ఉందని, జీరో ఎఫ్ఐఆర్ విధానం ద్వారా ఏ పోలీసు స్టేషన్‌లోనైనా ఫిర్యాదు నమోదు



చేయవచ్చని ఆమె వివరించారు. చట్టపరమైన రక్షణతో పాటు మానసిక ధైర్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మహిళలు తమ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళా సహాయ కేంద్రం 181, అత్యవసర సేవల కోసం 112, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. శక్తి యాప్ వంటి భద్రతా సదుపాయాలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. ఇటీవల విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల ఘటనలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె, విద్యాసంస్థలు కౌన్సెలింగ్ సదుపాయాలను బలోపేతం చేసి విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# విద్యుత్ రంగ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎం.కొండూరు, సెప్టెంబర్ 29 :**

విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాలకు కూడా పట్టణ స్థాయి విద్యుత్ సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎం.కొండూరు విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభంతో తిరువూరు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న లో-ఓల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని మంత్రి పేర్కొన్నారు. గృహ వినియోగదారులు, రైతులు, వ్యాపారులు, చిన్న పరిశ్రమల యజమానులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయని చెప్పారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ముందుచూపుతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించినట్లు వివరించారు. భవిష్యత్తులో మరింత విద్యుత్ అవసరాలు పెరిగినా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం ఈ కేంద్రానికి ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందని మంత్రి చెప్పారు. విద్యుత్ ప్రసార, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేయడం ద్వారా వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. గతంలో విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేకుండా సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ రంగం వెన్నెముకలాంటిదని, పరిశ్రమలు, వ్యవసాయం, వాణిజ్య రంగాల పురోగతికి నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. కొత్త ఉపకేంద్రాలు, ప్రసార మార్గాలు, పంపిణీ వ్యవస్థల విస్తరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మరింత మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఈ ఉపకేంద్రం అందుబాటులోకి రావడం వల్ల తిరువూరు ప్రాంతంలో కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు అవకాశాలు మెరుగుపడతాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా ఉండటంతో రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం కావడానికి విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం ప్రాంత అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

# పేదలకు పట్టాభిషేకం

**మొదటి పేజీ తరువాయి** వేస్తోంది. పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో భాగంగా ఇవాళ విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేలాది కుటుంబాలకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించనున్నారు. ఈ విడతలో సుమారు 24,057 కుటుంబాలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. దాదాపు 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న నివాస స్థలాలకు క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ విలువ ప్రకారం ఈ భూముల విలువ సుమారు రూ. 9,800 కోట్లుగా ఉండగా.. బహిరంగ మార్కెట్ విలువ రూ. 24,297 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే ఇన్నాళ్లుగా హక్కుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు కేవలం ఒక పత్రం మాత్రమే కాకుండా.. భవిష్యత్తులో ఆస్తిపై చట్టబద్ధమైన హక్కు, ఆర్థిక భద్రత కల్పించే అవకాశం ఏర్పడుతోంది. విజయవాడ నగరంతో పాటు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల పరిధిలోని పలు ప్రాంతాల కుటుంబాలు ఈ ప్రయోజనం పొందనున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలోని పలు నియోజకవర్గాలు, కృష్ణా జిల్లాలోని గన్నవరం పరిధిలోని లబ్ధిదారులకు కూడా ఈ పట్టాలు అందనున్నాయి. ముఖ్యంగా విజయవాడ తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల్లో కొంద ప్రాంతాలు సహా దశాబ్దాలుగా నివాసం ఉంటున్న కుటుంబాలకు ఈ క్రమబద్ధీకరణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు రావడంతో భవిష్యత్తులో ఆస్తి లావాదేవీలు, నిర్మాణం, రుణ సదుపాయాల విషయంలో వారికి మరింత చట్టబద్ధత లభించే అవకాశం ఉంది. ఇది విజయవాడకే పరిమితమైన కార్యక్రమం కాదు. రాష్ట్రవ్యాప్తంగా యాజమాన్య హక్కులు లేని పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలను క్రమబద్ధీకరించే ప్రక్రియను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. ఇప్పటికే విశాఖపట్నంలో వేలాది కుటుంబాలకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించగా.. ఇప్పుడు విజయవాడలో మరో భారీ విడతకు ప్రభుత్వం సిద్ధమైంది. వివిధ కేటగిరీల ప్రభుత్వ భూములు, పాత నివాస స్థలాల క్రమబద్ధీకరణ ద్వారా పేదలకు భద్రమైన ఆస్తి హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ కార్యక్రమం రాజకీయంగానూ ప్రాధాన్యత సంతరించుకుంది.

# శ్వేత సంపాదకీయం

**బుధవారం 30-9-2026**

## మూడు పార్టీల సెమీ ఫైనల్ సమరం...?

ఖైరతాబాద్ ఉప ఎన్నిక, హుజురాబాద్‌పై ఉత్కంఠ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సమరం. జిహెచ్ఎంసి, స్థానిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు అసలైన బలపరీక్ష. తెలంగాణ రాజకీయాల్లో 2027కి ముందే మూడు కీలక పరీక్షలు తెరపైకి వచ్చాయి. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. హుజురాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి సంబంధించిన న్యాయ, రాజకీయ పరిణామాలు మరో ఉప ఎన్నికకు ఆస్కారం కల్పిస్తోంది. అదే సమయంలో మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు కొత్త ఓటర్ల జాబితా ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికలు మార్చి 2027లో జరగాల్సి ఉండటంతో ఇప్పటి నుంచే మూడు ప్రధాన పార్టీలు కసరత్తు మొదలుపెట్టాయి.

ఇవి వేర్వేరు ఎన్నికలు. కానీ రాజకీయ ప్రభావం మాత్రం పరస్పరం ముడిపడి ఉంటుంది. కాంగ్రెస్‌కు అధికార బలం ఎంతవరకు పనిచేస్తుందో, బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లో ఇంకా ఎంత పునాది మిగిలి ఉందో, బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో కనిపించిన పట్టణ బలం అసెంబ్లీ స్థాయిలోనూ ఉందో, లేదో ఈ ఎన్నికలతో వెల్లడి కానుంది. పార్టీ ఫిరాయింపు నుంచి ప్రజా తీర్పు వరకు... సుప్రీంకోర్టు దానం నాగేందర్ అనర్హతపై తెలంగాణ హైకోర్టు తీర్పును సమర్థించడంతో ఖైరతాబాద్ సీటు ఖాళీగా మారింది. నాగేందర్ 2023లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచి 2024 ఏప్రిల్‌లో కాంగ్రెస్‌లో చేరి సికింద్రాబాద్ లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. హైకోర్టు ఆయన అనర్హతను ఏప్రిల్ 23, 2024 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా పేర్కొనగా, సుప్రీంకోర్టు దానిలో జోక్యం చేసుకోలేదు. అనంతరం అసెంబ్లీ అధికారికంగా ఖైరతాబాద్ స్థానాన్ని ఖాళీగా ప్రకటించింది. దానం నాగేందర్ వ్యక్తిగత బలం గెలుస్తుందా? లేక ఫిరాయింపు అంశంపై బీఆర్ఎస్ చేసే ప్రచారం పైచేయి సాధిస్తుందా? కాంగ్రెస్ మళ్లీ నాగేందర్‌ను రంగంలోకి దింపితే, ఆయనకు వ్యక్తిగత నెట్‌వర్క్ ఒక ఆస్తి. కానీ అదే సమయంలో

గెలిచిన పార్టీని వదిలి మరో పార్టీలోకి వెళ్లిన వ్యక్తి అనే రాజకీయ ప్రశ్న కూడా ఆయనపై ఉంటుంది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఈ అంశానికి మరింత చట్టపరమైన నేపథ్యం వచ్చింది.

ఓటర్ల జాబితా, ఈసారి మరో పెద్ద కారకం. ఖైరతాబాద్‌లో ఎస్ఐఆర్ సందర్భంగా 2.93 లక్షలకు పైగా ఉన్న ఓటర్లలో 1.23 లక్షలకు పైగా పేర్లు తొలగించబడినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. దీనిని ఏకపక్షంగా ఏ పార్టీ ఓటు బ్యాంకుకు జరిగిన నష్టంగా చూడటం తొందరపాటు. కొత్త జాబితాలో ఎవరు మిగిలారు? ఎవరు తిరిగి నమోదు చేసుకున్నారు? పోలింగ్ రోజున వాస్తవంగా ఎవరు బయటకు వస్తారు?

ఈ మూడు ప్రశ్నలే ఫలితాన్ని ప్రభావితం చేయవచ్చు.

కాంగ్రెస్‌కు ఖైరతాబాద్ సాధారణ ఉప ఎన్నిక కాదు. 2025 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో వి. నవీన్ యాదవ్ 98,988 ఓట్లు సాధించి బీఆర్ఎస్ అభ్యర్థి మగంటి సునీతపై 24,729 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు మాత్రమే వచ్చి డిపాజిట్ కోల్పోయారు. ఆ ఫలితం కాంగ్రెస్‌కు హైదరాబాద్‌లో పట్టణ విస్తరణకు సంకేతంగా నిలిచింది. ఇప్పుడు ఖైరతాబాద్‌లో కూడా గెలిస్తే, జూబ్లీహిల్స్ ఫలితం ఒక్క నియోజకవర్గానికి పరిమితం కాలేదనే రాజకీయ వాదనకు బలం వస్తుంది. పార్టీ అధికారంలో ఉండటం, ప్రభుత్వ పథకాల ప్రచారం, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకత్వాన్ని సమీకరించే సామర్థ్యం, దానం నాగేందర్‌కు ఉన్న వ్యక్తిగత నెట్‌వర్క్, జూబ్లీహిల్స్ ఫలితంతో వచ్చిన మానసిక ఉత్సాహం కాంగ్రెస్ కు ఉన్న బలాలు. కానీ ప్రభుత్వంపై స్థానిక అసంతృప్తి, ఫిరాయింపు అంశం, అభ్యర్థి ఎంపిక, స్థానిక సమస్యలు, ఓటర్ల జాబితాలో మార్పులు, ఇవన్నీ కాంగ్రెస్‌కు పరీక్షలే. ఇక బీఆర్ఎస్‌కు ఖైరతాబాద్ ఫలితం సంఖ్య కంటే పెద్దది. 2023లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలవలేదు. ఇప్పుడు 2023లో తానే గెలిచిన ఖైరతాబాద్‌ను తిరిగి సాధిస్తే, పార్టీ పూర్తిగా క్షీణించలేదనే సందేశం క్యాడర్‌కు ఇవ్వగలదు. బీఆర్ఎస్ ప్రధాన ఆయుధం దానం నాగేందర్ వ్యవహారమే. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యే పార్టీ మార్చి వెళ్లాడు. చివరకు న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది... అనే కథనాన్ని బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది. ఇది కేవలం కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారం కాదు. 2023లో తమకు ఓటు వేసిన ఓటర్లను మళ్లీ ఒక చోట చేర్చుకునే ప్రయత్నం.

ఖైరతాబాద్ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. అందువల్ల ఈ ఉప ఎన్నిక బీజేపీకి, ముఖ్యంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యం కలిగిస్తుంది. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి 17,061 ఓట్లు మాత్రమే రావడం, మూడో స్థానంలో నిలవడం, డిపాజిట్ కోల్పోవడం ఇప్పటికే పార్టీకి హెచ్చరికగా నిలిచింది. అయితే ఒక ఉప ఎన్నిక ఫలితాన్ని మొత్తం నగరానికి వర్తింపజేయడం కూడా సరికాదు. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ సామాజిక నిర్మాణం, అభ్యర్థులు, స్థానిక సమస్యలు వేర్వేరు. అందుకే ఖైరతాబాద్ బీజేపీకి పునరుద్ధరణకు వచ్చిన ఒక అవకాశం, సంస్థాగత బలాన్ని నిరూపించుకునే పరీక్ష కూడా. బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో ఉన్న ఓటు అసెంబ్లీ ఉప ఎన్నికలో ఎంత వరకు మారుతుంది అన్నది కీలకం. అసలు పోరాటం మూడు పార్టీల మధ్య మాత్రమే కాదు, ఈ మూడు ఎన్నికల్లో ప్రతి పార్టీకి వేర్వేరు లక్ష్యాలు ఉన్నాయి.

మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్, వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు మార్చి 2027లో ఖాళీలు ఏర్పడనున్న నేపథ్యంలో కొత్త ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమైంది. నవంబర్ 1, 2026 అర్హత తేదీగా నిర్ణయించగా, ఫారం-18 ద్వారా దరఖాస్తులకు నవంబర్ 6 చివరి తేదీగా ప్రకటించారు. ఇది మిగిలిన రెండు ఎన్నికల కంటే భిన్నమైన పోరాటం. ఇక్కడ, ఉద్యోగాలు, నియామకాలు, నిరుద్యోగం, విద్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, పట్టభద్రుల స్థానిక సమస్యలు, ఎన్నికల చర్చను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే దీనిని ఇప్పుడే ప్రభుత్వంపై రెఫరెండంగా పిలవడం కూడా తొందరపాటు. ఓటరు నమోదు పూర్తయి, అభ్యర్థులు, ప్రచార అంశాలు, పోలింగ్ పరిస్థితులు స్పష్టమైన తర్వాతే వాస్తవ రాజకీయ దిశ తెలుస్తుంది.

ఖైరతాబాద్ ఫలితం ఒక్క నియోజకవర్గం ఫలితంగా ముగిసిపోదు. హుజురాబాద్‌లో ఉప ఎన్నిక పరిస్థితి ఏర్పడితే అది మరో రాజకీయ సంకేతంగా మారుతుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు మాత్రం పట్టణ, విద్యావంతుల, ఉద్యోగ ఆశావహ వర్గాల మనోభావాలను కొలిచే ప్రత్యేక పరీక్షగా నిలుస్తాయి. మూడు ఎన్నికలను కలిపి చూస్తే ఒక విషయం మాత్రం స్పష్టం. కాంగ్రెస్‌కు, అధికార బలం ప్రజా మద్దతుగా మారుతుందా? బీఆర్ఎస్‌కు, ఓటముల తర్వాత క్యాడర్‌ను మళ్లీ ఏకం చేయగలదా?

బీజేపీకి, పార్లమెంట్ బలం అసెంబ్లీ బూత్ బలంగా మారిందా? ఈ మూడు ప్రశ్నలకు సమాధానాలు వచ్చే ఎన్నికల ఫలితాల్లో మాత్రమే కాదు, 2027 జీహెచ్ఎంసీ, మున్సిపల్ రాజకీయాల్లోనూ ప్రతిధ్వనించే అవకాశం ఉంది. ఇది ఫైనల్ కాదు. కానీ ఫైనల్‌కు ముందు ఎవరి బలం ఎంతో, ఎవరి బలహీనత ఎంతో, తేల్చే సెమీ ఫైనల్ మాత్రం ఇదేనని భావించ వచ్చు.



## కుషాయిగూడ డిపోలో ఐక్య కూటమి ప్రచార జోరు

### కార్మికుల మద్దతు కోరిన గౌరవ అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి

కుషాయిగూడ, సెప్టెంబర్ 29: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఇందులో భాగంగా మంగళవారం కుషాయిగూడ ఆర్టీసీ డిపో వద్ద బాణం గుర్తు అభ్యర్థి శ్రీ అశ్వద్ధామ రెడ్డి గారు బలపరిచిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ (టి.డబ్ల్యూ.ఎఫ్) గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో లోని ఉద్యోగులు, కార్మికులతో ఆమె మమే కమై యూనియన్ కార్యక్రమాలు, కార్మికుల సమస్యలపై చర్చించారు టి.డబ్ల్యూ.యు - ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఐక్య కూటమి అభ్యర్థులను బలపరచాలని, బాణం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టి.డబ్ల్యూ.యు డిపో కార్యదర్శి ఏ.మల్లికార్జున్, డిపో అధ్యక్షులు టి.శ్రీనివాస్ గౌడ్ గారు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కార్యదర్శి సిహెచ్. ఉపేందర్, అధ్యక్షులు సోమయ్యతో పాటు మహిళా నాయకులు కౌసల్య, రోజా, సుధా, సంధ్య, శాంత తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలపై ఆందోళన తప్పదు

**టియుడబ్ల్యూజె కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి**

నాచారం, సెప్టెంబర్ 29: జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం మల్లాపూర్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏమాత్రం చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరుతో జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు వచ్చేలా సంఘం పాటుపడిందని స్పష్టం చేశారు. ఐక్యమత్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అతిపెద్ద సంఘంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం మన సంఘం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి డి.వెంకట్ రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.మల్కయ్య, సలహాదారులు భాస్కర్ రెడ్డి, కీసరి సహదేవ చారి, జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్ శర్మ, కే.సీ.మోహన్, పంజాల శ్రీనివాస్ గౌడ్, అక్బర్, ఆదిమూలం శ్రీనివాస్, రంగు మల్లేష్, రమేష్, జిల్లా హెల్త్ కమిటీ కన్వీనర్లు కొలనుపాక చంద్రమౌళి, విజయ్, టీయూడబ్ల్యూజే ఉప్పల్ నియోజకవర్గ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డి.సురేష్, ఉపాధ్యక్షులు రుద్రగోని నర్సింగ్, కోశాధికారి వేముల శంకర్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల తిరుపతిరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జ్యోతిర్మయ చారి, ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, నియోజకవర్గంలోని జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవుళ్ళపై రాజకీయాలా...

**చక్రిపుల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు**

చర్లపల్లి, సెప్టెంబర్ 29 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలపై నిరసిస్తూ బిజెపి చర్లపల్లి డివిజన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఢిల్లీలో మాట్లాడుతూ 'శివుడు పేదల దేవుడు... రాముడు సంపన్నుల దేవుడు' అంటూ వ్యాఖ్యానించడంతోపాటు ఉత్తర, దక్షిణ ప్రాంతాలను ద్రావిడులు, ఆర్యులు అని ముడిపెట్టి మాట్లాడారని ఈ వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని బిజెపి నాయకులు ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ హిందూ దేవుళ్ళపై మరియు హిందువులపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని... లేనట్లయితే, హిందువులంతా సంఘటితమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

## ఆర్టీసీ ఎన్నికల్లో బహుజన వర్కర్స్ యూనియన్‌కు మద్దతు ఇవ్వండి...

**జనరల్ సెక్రెటరీ అభ్యర్థి సుద్దాల సురేష్ విజ్ఞప్తి**

తార్నాక, సెప్టెంబర్ 29: ఈ నెల 9న జరగనున్న తెలంగాణ ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో బహుజన వర్కర్స్ యూనియన్ తరపున జనరల్ సెక్రెటరీగా పోటీ చేస్తున్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని సుద్దాల సురేష్ కోరారు. మంగళవారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే యూనియన్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.







# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు, కార్మికులు హర్షం**

**సభలో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లలిత కుమారి, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ**

గజపతినగరం, సెప్టెంబర్ 29,

నియోజకవర్గంలోని జామీ మండలం భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు, కార్మికులకు 9 కోట్ల 12 లక్షల రూపాయలు నిధుల మంజూరుకు జీవో జారీ చేయడంతో రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు కార్మికులు ఆహ్వానం మేరకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం శ్రీ విజయ రామ గజపతి సహకార చక్కెర కర్మాగారం (భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ) వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులు థాంక్యూ సీఎం సార్ థాంక్యూ కొండపల్లి సార్ అంటూ ప్లకార్డులతో హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లోనే షుగర్ ఫ్యాక్టరీ మూసివేసి రైతులను, కార్మికులను, ఉద్యోగులను రోడ్డున పడవేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, మంత్రిగా నేను అసెంబ్లీలో భీమసింగి షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడి న్యాయం చేయాలని కోరగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు కార్మికులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను గమనించి జీతాలు, విఆర్ఎస్ బకాయిలకు నిధులు మంజూరుకు జీవో విడుదల చేయటం జరిగిందన్నారు. దశలవారీగా ఫ్యాక్టరీ కి సంబంధించిన సమస్యలను పరిష్కరించడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటే వైసీపీ పార్టీ బురద జల్లుతుందన్నారు. ప్రస్తుతం వచ్చిన జీవో కారణంగా 300 కుటుంబాలకు పైగా న్యాయం జరగడంతో పాటు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. బకాయిలు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వంపై అబాండాలు వేస్తూ, అపోహలు సృష్టిస్తున్న వైసీపీ నాయకుల మాటలను నమ్మవద్దని, త్వరలోనే రైతులు, షేర్ హోల్డర్స్ తో సమావేశాలు నిర్వహించి తదనగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఉద్ఘాటించారు. ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ మూతపడిన ఫ్యాక్టరీల జీతభత్యాల కోసం ఏళ్ల తరబడి చూడాల్సి వస్తుందని, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతోనే ఇంత వేగవంతంగా ఉద్యోగులకు, కార్మికులకు వేతనాల జీవో రావడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారి ఆకాంక్షలను నెరవేర్చటమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఫ్యాక్టరీ సమస్యలను పెడచెవిన పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఆర్థికపరమైన ఇబ్బందులు చాలా ఉన్నప్పటికీ చక్కెర కర్మాగార ఉద్యోగులకు న్యాయం చేయాలనే సంకల్పంతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లలిత కుమారి కృషితోనే నిధులు మంజూరు కోసం జీవో రావడం జరిగిందన్నారు. ఉద్యోగుల కార్మికులు కుటుంబాలకు కూటమి ప్రభుత్వం చేసిన మేలు మరవకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు తదితరులు పాల్గొన్నారు.






# పండగలా పేదలకు పట్టాభిషేకం

**సాకారం కానున్న 24 వేలకు పైగా పేద కుటుంబాల దశాబ్దాల కల**

**కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి**

**కార్యక్రమం విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

పేద కుటుంబాల దశాబ్దాల కలను సాకారం చేస్తూ అర్హులైన వారికి శాశ్వత చిరునామా, పూర్తి హక్కులతో చట్టబద్ధత కల్పించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30న పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించనుందని.. ఈ కార్యక్రమం విజయవంతానికి అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఇలక్కియతో కలిసి కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పేదల పట్టాభిషేకం కార్యక్రమంపై సమన్వయ శాఖల అధికారులు, గ్యాలరీల ఇన్‌ఛార్జులు తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అజిత్ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో గౌరవ ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. వివిధ రకాల ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకొని ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న వారి ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఇందుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు గత రెండేళ్లుగా ఎంతో కృషిచేశారన్నారు. ఎన్‌టీఆర్ పట్టాలతో పాటు వివిధ అసైనీ పట్టాలు కలిగిన వారు, అభ్యంతరం లేని పోరంబోకు భూముల్లో వారసుల ఆక్రమణ/నివాసాలు, పీవోటీ ఉల్లంఘనలు ఇలా వివిధ కేటగిరీలకు సంబంధించి జిల్లాలో తొలిదశలో క్రమబద్ధీకరణకు 24 వేల మందికి పైగా లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. వీరికి ఆస్తిపై పూర్తి హక్కులు కల్పించేలా ప్రభుత్వం పత్రాలు అందించనుందని.. దీంతో దశాబ్దాలుగా తాము ఉంటున్న ఇళ్లపై ఉన్న అనిశ్చితి తొలగనుందని.. 616.56 ఎకరాల (దాదాపు 29,84,145 చదరపు గజాలు)కు పైగా భూమికి సంబంధించి ప్రైవేటు ఆస్తికి సమానంగా అన్ని హక్కులు కల్పించే పత్రాలు చేతికందనున్నాయన్నారు. వీటి ఎస్ఆర్ విలువ దాదాపు రూ. 9,800 కోట్లు కాగా మార్కెట్ విలువ రూ. 23 వేల కోట్లకు పైగా ఉంటుంది.

లిఅనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అధికారులతో కలిసి మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. దాదాపు 100 ప్రత్యేక కౌంటర్ల ద్వారా లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. వీరికి ప్రత్యేక ఇన్‌ఛార్జులను నియమించగా.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా కార్యక్రమం జరిగేలా దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారులకు రవాణా సౌకర్యం, వేదిక వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాల ఏర్పాటు, సీటింగ్ అరేంజ్‌మెంట్, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ తదితరాలకు సంబంధించి సూచనలిచ్చారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమ పర్యవేక్షకుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మరియు ఖుూూ కార్యదర్శి శ్రీమతి జు. శ్రీదేవి**

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



హైదరాబాద్, సెప్టెంబర్ 29, 2026:

హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమాల నిర్వాహకులు మరియు పర్యవేక్షకుల కోసం ఒక న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. వృద్ధుల హక్కులు, సంక్షేమ చట్టాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు ఆశ్రమ నిర్వహణ అంశాలపై ఇందులో ప్రధానంగా చర్చించారు. హైదరాబాద్‌లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో, హైదరాబాద్ వృద్ధాశ్రమాల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రాజేందర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (సెషన్స్ డివిజన్, నాంపల్లి, హైదరాబాద్) కార్యదర్శి శ్రీమతి జు. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ, వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం, భద్రత, వైద్య సదుపాయాలు, పౌష్టికాహారం, వసతి మరియు అవసరమైన న్యాయ సహాయం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నొక్కి చెప్పారు. వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులు లేదా వారి హక్కుల ఉల్లంఘన జరిగిన సందర్భాల్లో అందుబాటులో ఉన్న న్యాయప రమైన పరిష్కారాలు మరియు ఉచిత న్యాయ సేవల గురించి సమాచారం అందించబడిం ది. వృద్ధాశ్రమాలలో వృద్ధుల హక్కుల పరిర క్షణ, భద్రత, పరిశుభ్రత, వైద్య సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం మరియు ప్రభుత్వ మార్గదర్శకాల అమలుపై అవగాహన కల్పించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ పథకాలు మరియు మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయడంపై, అలాగే ఆశ్రమ సిబ్బంది మరియు పర్యవేక్షకులు వృద్ధుల పట్ల గౌరవంతో మరియు మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన ఆవశ్యకతపై ప్రత్యేక దృష్టి సారించారు. అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ రాజేందర్, వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు పర్యవేక్షకులు, ఖ=ూ కమిటీ సభ్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ సేవలు గర్భిణీలు, బాలింతలు సద్వినియోగించుకోవాలి

కామవరపుకోట : అంగన్వాడీల్లో అందించే సేవలు గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో బ్యూలా తెలిపారు. మండల కేంద్రంలోని కొండగూడెం 3 అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకునే ఆహారంతో పాటు జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు కారే సాల్మాన్ రాజు అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ మౌనిక, భారతి సూపర్వైజర్ ఎం విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.



## పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యమే లక్ష్యం

**2న విజయవాడ అమరావతిలో 'స్వచ్ఛతాన్' మారథాన్**

**10 వేల మందితో భారీ పరుగుకు సన్నాహాలు**

**స్వచ్ఛతాన్ మారథాన్‌తో పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన**

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్**

విజయవాడ: సెప్టెంబర్ 29,2026. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛ దివస్ సందర్భంగా విజయవాడ--అమరావతి ప్రాంతంలో "స్వచ్ఛతాన్" మారథాన్ నిర్వహిస్తున్నట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. విజయవాడ ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మంగళవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ "స్వచ్ఛతాన్" మారథాన్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుధ్యంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి నుంచి "స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర" ఉద్యమాన్ని విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల్లో మరింతగా ప్రోత్సహించేందుకు గత ఏడాది ప్రారంభించిన "స్వచ్ఛతాన్" రన్ తొలి ఎడిషన్ విజయవంతమైందని, దేశవ్యాప్తంగా సుమారు 6 వేల నుంచి 7 వేల మంది రన్నర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ ఏడాది నిర్వహిస్తున్న రెండో ఎడిషన్‌కు హెచ్డిఎఫ్సి బ్యాంక్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోందన్నారు. పరిశుభ్రత, పారిశుధ్యం, ఆరోగ్యం అనే ప్రధాన ఇతివృత్తాలతో నిర్వహిస్తున్న "స్వచ్ఛతాన్" మారథాన్‌కు ఈ ఏడాది సుమారు 10 వేల మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. 5కె, 10కె, 21కె (హాఫ్ మారథాన్) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, విజేతలకు మొత్తం రూ.10 లక్షల నగదు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 2న ఉదయం 5 గంటలకు విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి స్వచ్ఛతాన్ మారథాన్ ప్రారంభమవుతుంది. మంత్రి నారా లోకేష్ మారథాన్‌ను ఫ్లాగ్ ఆఫ్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో పాటు సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్నారు. ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంపోలీస్ కంట్రోల్ రూమ్ వినాయకుడి గుడి సీతమ్మ వారి పాదాలు కృష్ణా బ్యారేజ్ స్టీల్ బ్రిడ్జి అమరావతి రాజధాని ప్రాంతంలోని మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం వరకు కొనసాగి, తిరిగి విజయవాడకు చేరుకుంటుందని తెలిపారు. మారథాన్‌కు విజయవాడ పోలీస్ కమిషనరేట్, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పూర్తి బందోబస్తు, రూట్ క్లియరెన్స్ ఏర్పాట్లు చేస్తున్నారు. 10కె, 21కె విభాగాల్లో పాల్గొనే రన్నర్లకు సాంకేతికంగా సమయాన్ని నమోదు చేసే టైమింగ్ బిబ్స్‌ను అమ్మా కల్యాణమండపం వద్ద అందించనున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో రన్నర్లను ప్రోత్సహించేందుకు డ్రమ్మర్లు, కళాబృందాల ప్రదర్శనలు, జుంబా మరియు ఇతర వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.




# విధి నిర్వహణలో పేరు పొందాలి

**శాంతి భద్రతలతో పాటు సమాజ సేవ**

**కూటమి ప్రభుత్వం 6 వేల పోస్టులు భర్తీ**

**కుటుంబ సభ్యుల సమక్షంలో ఉద్విగ్న క్షణాలు**

**పాసింగ్ పెరేడ్‌లో కొండపల్లి శ్రీనివాస్**

విజయనగరం, సెప్టెంబర్ 29, శిక్షణ పూర్తి చేసుకుని కానిస్టేబుల్ బాధ్యతల స్వీకరిస్తున్న కానిస్టేబుల్స్ అందరూ పోలీస్ విధి నిర్వహణలో పేరు పొందాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవా సాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో శిక్షణ పూర్తిచేసుకున్న 198 పోలీసు కానిస్టేబుళ్ల పాసింగు ఔట్ పరేడ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విశిష్ట అతిథిగా హాజరు అయ్యి, శిక్షణ పూర్తిచేసుకున్న పోలీసులు నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. శిక్షణకాలంలో విధినిర్వ హణ, క్రమశిక్షణ, క్రీడలు, ఇండోర్- అవుట్‌డోర్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ క్యాడెట్లకు మెమొంటో పురస్కారాలను, శిక్షణ పూర్తిచేసుకున్న కానిస్టేబుళ్లకు జ్ఞాపికలను మంత్రి అందజేశారు. 9 నెలల పాటు శిక్షణ తీసుకున్న కానిస్టేబుల్స్ తమ కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎంతో ఉద్విగ్నంగా క్రమశిక్షణతో కూడిన గౌరవ వందనం, పరేడ్ ప్రదర్శనలు, మార్చ్ ఫాస్ట్ లు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతతో ప్రజలకు సేవలు అందించేందుకు నూతన పోలీసు కానిస్టేబుళ్లు ఎల్లప్పుడూ అంకిత భావంతో పనిచెయ్యాలని పిలుపు నిచ్చారు. పోలీసుశాఖలో ఈ రోజు ఒకగొప్ప పండుగరోజని, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు బీటెక్లు, యంఏ, పిహెచ్డీలు ఇలా ఎన్నో ఉన్నత చదువులు చదివి పోలీసు శాఖను ఎన్నుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. కఠినమైన శిక్షణను 9 నెలలు పాటు విజయవంతంగా పూర్తిచేసుకుని ప్రజాసేవకు సిద్ధమైన నూతన కానిస్టేబుళ్లకు అభినందనలు తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, ప్రజలు ప్రాణ, మాన, ఆస్తి రక్షణ బాధ్యత వహించే అత్యున్నతమైన బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పోలీసు పోస్టులు భర్తీ చేస్తూ, సంక్షేమానికి, పోలీసు వ్యవస్థ బలోపేతానికి పూర్తిసహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. సమాజంలో శాంతిభద్ర తలు పరిరక్షణలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమైందని స్పష్టం చేశారు. ఆధునిక సాంకే తికతను, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజలు నమ్మకాన్ని చూరగొనాలని మంత్రి కొండపల్లి పిలుపునిచ్చారు. 4 వేల రూపాయల స్టైఫండ్ ను 12 వేల రూపాయలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు దక్కుతుందన్నారు. అలాగే ఈ ఏడాది 6 వేల పోలీసు పోస్టులను భర్తీ చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకుని కానిస్టేబుల్స్ అందరూ ఉద్యోగ విధులలో రాణించాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి కృషి చేయాలని సూచించారు. వృత్తి ధర్మంలో కష్టాలను, అనేక సవాళ్లను ఎదుర్కొని పోలీసు గౌరవాన్ని పేరును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి, ఎమ్మెల్సీలు కావలి గ్రీష్మ, గాదె శ్రీనివాస నాయుడు, ఇందుకూరి రఘురాజు, ఏ ఆర్ ఎస్ పి సౌమ్యలత వివిధ జిల్లాల ఎస్పీలు పోలీసు ఉన్నతాధికారులు, నూతన కానిస్టేబుల్స్ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :**



తమ్మిడికుంట, సున్నం చెరువుల అభివృద్ధి పనులను వేగవంతం చేసి పరిసర ప్రాంతాలను కూడా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఈ రెండు చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించారు. చెరువుల్లో పూడిక తొలగింపు, లోతు పెంపు పనులు సంతృప్తికరంగా జరిగాయని పేర్కొంటూ తదుపరి అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చెరువుల చుట్టూ బలమైన రక్షణ కంచె ఏర్పాటు, నడక మార్గాల నిర్మాణం, పచ్చదనం పెంపు వంటి పనులను పరిశీలించిన కమిషనర్ వాటిని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా పండుగ సందర్భంగా ఈ రెండు చెరువులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించే అవకాశమున్న నేపథ్యంలో పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సున్నం చెరువుకు సంబంధించిన నీటి ప్రవాహ మార్గం, కల్వర్టు నిర్మాణం, రహదారి అభివృద్ధి పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. ఈ పనులను తక్షణమే పూర్తి చేసి చెరువు చుట్టూ రాకపోకలకు అనుకూల పరిస్థితులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గాయత్రినగర్, బోరబండ ప్రాంతాల నుంచి చెరువుకు వచ్చే మార్గాలను కూడా మెరుగుపరచాలని సూచించారు. చెరువు అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాల సుందరీకరణకు కూడా సమాన ప్రాధా న్యం ఇవ్వాలని కమిషనర్ పేర్కొ న్నారు. చెరువు పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఆల య అభి వృద్ధి పను లను పరిశీ లించి అవస రమైన చర్యలపై అధికా రులతో చర్చించారు. చెరువుల పరిసర ప్రాం తాలు కుటుం బాలు, యువత, వృద్ధులు సంద ర్శించే వినోద కేంద్రా లుగా మారేలా ప్రణా ళికలు రూపొం దించాలని సూచిం చారు. ఈ సంద ర్భంగా స్థానికులు హైడ్రా కమిషనర్‌ను కలిసి చెరు వుల అభివృద్ధి పనులపై అభినందనలు తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన సున్నం చెరువు ప్రస్తుతం పూర్తిగా రూపురేఖలు మార్చుకుందని పేర్కొన్నారు. చెరువులో పూర్తి స్థాయిలో నీరు చేరితే మరింత అందంగా కనిపిస్తుందని అభిప్రా యపడ్డా రు. అనేక అవరోధాలను అధిగమించి చేప ట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. తమ్మిడికుంట అభివృద్ధి పనుల పురోగతిని కూడా అధికారులు సమీక్షిం చారు. త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతున్న ఈ రెండు చెరువుల వద్ద చేపట్టాల్సిన మిగిలిన పనులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజనతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో హైడ్రా, సీఎంసీ అధికారులు పాల్గొని అభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

## ఉద్యోగులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :**

ఉద్యోగులు విధులను సమర్థంగా నిర్వహించడంతో పాటు క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం వంటి రంగాలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సచివాలయ సాంస్కృతిక ఉత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మహేష్ దత్ హెక్కా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజూ పనిభారంతో విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని అన్నారు. కళలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని పేర్కొన్నారు. పని ఒత్తిడిని తగ్గించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిలో ఎన్నో కళా ప్రతిభలు దాగి ఉన్నాయని మంత్రి తెలిపారు. వాటిని వెలికితీసేందుకు ఇలాంటి సాంస్కృతిక వేదికలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగులు కేవలం కార్యాలయ బాధ్యతలకే పరిమితం కాకుండా తమలోని సృజనాత్మకతను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 29 :**



హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తన కుమార్తెలు శ్రీహిత, శ్రీహర్షితలతో కలిసి ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు విద్యావంతుల అభిప్రాయాలను ప్రతిబింబించే ముఖ్యమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇంకా ఓటరుగా నమోదు కాని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఉన్నత విద్య పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో భాగ స్వాములు కావడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడుతుందని అభిప్రా యపడ్డారు. ఓటరు నమో దుపై నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పట్టభద్రుల సమస్య లు, అభిప్రాయాలు, ఆశయాలు శాసన మండలిలో ప్రతిధ్వనించాలంటే ఎక్కువ మంది ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. యువతతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న పట్టభద్రులు కూడా నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించుకోవడం ప్రతి అర్హుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఓటు హక్కు వినియోగం ద్వారా సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించే అవకాశం ప్రతి పౌరుడికి లభిస్తుందని చెప్పారు.



## ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట, సెప్టెంబర్ 29 :**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో జరుగుతున్న పరిపాలనా కార్యకలాపాలు, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫైళ్ల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తనిఖీలో భాగంగా ముందుగా అధికారులు, ఉద్యోగుల హాజరు నమోదులను పరిశీలించిన కలెక్టర్, సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరవుతున్న తీరును సమీక్షించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి వాటి పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫైళ్లను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిజిటలైజ్డ్ రికార్డు గదిని కూడా కలెక్టర్ పరిశీలించారు. పాత రెవెన్యూ రికార్డుల డిజిటలీకరణ, భద్రపరిచే విధానం, రికార్డుల అందుబాటు వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ అవసరమైన సమయంలో వెంటనే అందుబాటులోకి వచ్చేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. భూ సేకరణలో ఉన్న పెండింగ్ అంశాలను గుర్తించి సంబంధిత అధికారులు, భూ యజమానులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీవో రమేష్‌కు ఆదేశించారు.

## కరీంనగర్ నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

**కరీంనగర్, సెప్టెంబర్ 29**

నూతనంగా నిర్మించిన కరీంనగర్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవా రం ప్రారంభించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై విస్తృత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమై పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. భవనం వద్ద పూల అలంకరణ, పరిసరాల పరిశుభ్రత, వాహనాల నిలిపివేత ఏర్పాట్లు, భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు. సందర్శకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సౌకర్యవంతంగా కార్యక్రమాల్లో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రాకపోకలకు సంబంధించి ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను కూడా మంత్రి పరిశీలించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించా రు. భద్రత, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నూతన కలెక్టరేట్ భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.







# మద్దూరులో బుల్డోజర్లు

**మద్దూరులో పేదల ఇళ్ల కూల్చివేత**

**60 కుటుంబాలు నిరాశ్రయులు**

**20 ఇళ్లు, షాపులు కూల్చివేత**

**నోటీసులు ఇవ్వలేదని బాధితుల ఆరోపణ**

**హరీశ్‌రావు తీవ్ర విమర్శలు**

**పరిహారం, పునరావాసం కోసం డిమాండ్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరులో రోడ్డు విస్తరణ పేరుతో చేపట్టిన కూల్చివేతలు రాజకీయ దుమారానికి దారితీశాయి. మద్దూరు నుంచి చింతల్‌దిన్నె వరకు రహదారి విస్తరణలో భాగంగా పేదల ఇళ్లు, దుకాణాలను తొలగించారని స్థానికులు, ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. సుమారు 60 కుటుంబాలు ఇళ్లను కోల్పోయాయని, మరో 20 కుటుంబాలు ఇళ్లతో పాటు వ్యాపార దుకాణాలను కోల్పోయాయని వారి వాదన. అయితే కూల్చివేతలకు ముందు నోటీసులు ఇచ్చారా? పరిహారం, పునరావాసంపై ఏ చర్యలు తీసుకున్నారు? అన్న అంశాలపై అధికారుల నుంచి స్పష్టమైన వివరాలు వెలువడాల్సి ఉంది. కూల్చివేతల సమయంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడం, వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న ఆరోపణలు పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చాయి. ఏళ్లుగా నివాసం ఉంటున్న తమ ఇళ్లను ఒక్కసారిగా తొలగిస్తే తాము ఎక్కడికి వెళ్లాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు. తమ సామగ్రిని తరలించేందుకు కనీస సమయం కూడా ఇవ్వలేదని కొందరు ఆరోపిస్తున్నారు. రహదారి విస్తరణ అవసరమే అయినా.. దాని కోసం ఇళ్లు, జీవనాధారాలు కోల్పోతున్న కుటుంబాలకు ముందస్తు సమాచారం, చట్టబద్ధమైన ప్రక్రియ, పరిహారం, పునరావాసం వంటి అంశాలు సమాంతరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. కొడంగల్ బిడ్డను అంటూ కొడంగల్ ప్రజల ఇళ్లనే కూల్చేస్తారా? అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారన్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని, బాధితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. భూసేకరణ చట్టం--2013ను ప్రస్తావిస్తూ బాధితుల హక్కులను కాపాడాలని కోరారు. అయితే ఈ చట్టంలోని పరిహారం, పునరావాస నిబంధనలు ఏ మేరకు వర్తిస్తాయన్నది భూసేకరణకు అనుసరించిన చట్టపరమైన విధానం, భూముల స్వభావం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. మొత్తంగా మద్దూరు కూల్చివేతలు అభివృద్ధి పనులు.. బాధితుల హక్కుల మధ్య సమతుల్యతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. రోడ్డు విస్తరణకు ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియ ఏమిటి? ప్రభావిత కుటుంబాలకు ఎలాంటి నోటీసులు ఇచ్చారు? పరిహారం లేదా ప్రత్యామ్నాయ నివాసంపై ఏ నిర్ణయం తీసుకున్నారు? అన్న విషయాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి పనులు ముందుకు సాగడం ఎంత ముఖ్యమో.. ఆ పనుల వల్ల నష్టపోతున్న సామాన్యులకు న్యాయం జరగడం కూడా అంతే ముఖ్యం. మద్దూరు ఘటనలో అధికారిక వివరణ, చట్టబద్ధ ప్రక్రియ, బాధితుల సమస్యలకు పరిష్కారమే ఇప్పుడు కీలకం.




# అభివృద్ధికి 'బాట'లు..

**అభివృద్ధిలో దూసుకుపోతున్న చీరాల.. రోడ్లు, డ్రైనేజీలు, వైద్యంపై అభివృద్ధి పనులు**

**మాలకొండయ్యపై అవినీతి ఆరోపణల మరక.. అభివృద్ధి వేళ.. ఎమ్మెల్యేపై ఆరోపణల మచ్చ**

**భూ వ్యవహారాలపై ఎమ్మెల్యేపై ఆరోపణలు.. స్థానిక ఎన్నికల వేళ చీరాలలో రాజకీయ వేడి**

బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చుట్టూ రాజకీయ వేడి పెరుగుతోంది. ఒకవైపు చీరాల పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల పనులు కొనసాగుతుండగా.. మరోవైపు ఎమ్మెల్యేపై అవినీతి, భూ వ్యవహారాలకు సంబంధించి ఆరోపణలు, విమర్శలు తెరపైకి వస్తున్నాయి. కొన్ని మీడియా కథనాల్లో వందల ఎకరాల భూములకు సంబంధించిన ఆరోపణలు ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, వాటిపై అధికారికంగా నిర్ధారిత వివరాలు లేదా తుది విచారణ ఫలితాలు ప్రజల ముందుకు రాలేదు. దీంతో ఆరోపణలు ఒకవైపు.. వాటికి సమాధానాలు, ఆధారాలు మరోవైపు అన్నట్లుగా చీరాల రాజకీయ వాతావరణం మారుతోంది.

ఇదే సమయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెడుతున్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు. ఇటీవల చీరాల మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు జరిగాయి. సెప్టెంబర్‌లోనే 7, 33వ వార్డుల్లో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయగా, 3వ వార్డులో రూ.15 లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైనేజీ కాలువలను ప్రారంభించారు. 28, 29వ వార్డుల్లో రూ.17.05 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.

చీరాల అభివృద్ధిని కేవలం పట్టణ రోడ్లు, డ్రైనేజీలకే పరిమితం చేయకుండా పర్యాటకం, చేనేత, తీరప్రాంత మౌలిక వసతులతో అనుసంధానించాలన్న ప్రయత్నాలు కూడా కనిపిస్తున్నాయి. చీరాల తీర ప్రాంతంలో అంతర్జాతీయ హోటల్ బ్రాండ్ చీశీజశీవశ్రీకు 225 గదుల బీచ్‌ఫ్రంట్ రిసార్ట్ కోసం ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టు 2031లో ప్రారంభం కావాల్సి ఉంది. తీర ప్రాంత పర్యాటక అభివృద్ధికి ఇలాంటి ప్రైవేట్ పెట్టుబడులు ఎంతవరకు దోహదపడతాయన్నది భవిష్యత్తులో తేలనుంది.

అదే సమయంలో చీరాల ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవన పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించడం కూడా నియోజకవర్గంలో కొనసాగుతున్న మౌలిక వసతుల కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య సేవలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి స్థానిక అవసరాలపై దృష్టి పెట్టినట్లు ఎమ్మెల్యే పలు సందర్భాల్లో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన నేపథ్యంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలోనూ ఆయన పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఇక స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ చీరాల రాజకీయాల్లో ఎమ్మెల్యే పనితీరు చర్చకు రావడం సహజమే. కూటమి పార్టీల మధ్య సమన్వయం, స్థానిక నాయకత్వాన్ని ఏకతాటిపైకి తీసుకురావడం, మున్సిపల్ రాజకీయాల్లో పార్టీ బలాన్ని పెంచుకోవడం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలు రాజకీయంగా ఆయనను ఇబ్బంది పెట్టే ప్రయత్నమని అనుచరులు భావిస్తుండగా.. ప్రతిపక్షాలు, విమర్శకులు మాత్రం ఆరోపణలపై స్పష్టత అవసరమని చెబుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఆరోపణలను రాజకీయ ప్రచారంగా కొట్టిపారేయడం గానీ, అవే నిజాలని నిర్ధారించడం గానీ కాకుండా.. సంబంధిత భూముల వివరాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ఒప్పందాలు, విచారణ నివేదికలు ప్రజల ముందుకు రావడమే పారదర్శకతకు మార్గం.

మొత్తంగా చూస్తే చీరాలలో ఇప్పుడు రెండు అంశాలు సమాంతరంగా నడుస్తున్నాయి. ఒకవైపు పట్టణ మౌలిక వసతులు, వైద్యం, పర్యాటకం, చేనేత రంగాలపై అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతుండగా.. మరోవైపు ఎమ్మెల్యే చుట్టూ ఆరోపణలు, రాజకీయ విమర్శలు ముదురుతున్నాయి. అభివృద్ధి పనులు ఎంత వేగంగా జరిగాయి? వాటి నాణ్యత ఎలా ఉంది? ప్రభుత్వ నిధులు ఎలా ఖర్చవుతున్నాయి? భూములకు సంబంధించిన ఆరోపణల్లో వాస్తవం ఎంత? అన్న ప్రశ్నలకు అధికారిక లెక్కలు, పత్రాలు, విచారణలే సమాధానం చెప్పాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చీరాల ప్రజలు అభివృద్ధి పనులతో పాటు ఈ ఆరోపణలు, వాటికి వచ్చే సమాధానాలను కూడా పరిశీలించే పరిస్థితి ఏర్పడింది.

ఇక అసలు రాజకీయ పరీక్ష స్థానిక సంస్థల ఎన్నికల సమయంలోనే కనిపించనుంది. అభివృద్ధి పనులను ప్రజలు ఎలా అంచనా వేస్తారు? ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న రాజకీయ సమీకరణాలు ఎంతవరకు కొనసాగుతాయి? కూటమి పార్టీల మధ్య సమన్వయం ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతుంది? అన్నది భవిష్యత్ రాజకీయ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం చీరాల అభివృద్ధి పనులపై ప్రభుత్వం, ఎమ్మెల్యే చెబుతున్న లెక్కలకు తోడు.. ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణలపై కూడా సంబంధిత పత్రాలు, అధికారిక వివరణలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది.



# లాయర్ల లొల్లి!

## విజయవాడలో న్యాయవాదుల నిరసన

**అడ్వొకేట్ గవాస్కర్‌పై రౌడీషీట్**

**రౌడీషీట్‌పై న్యాయవాదుల ఆందోళన**

**కోర్టు విధుల బహిష్కరణ**

**పోలీసులతో లాయర్ల వాగ్వాదం**

**అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**

విజయవాడలో న్యాయవాదుల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. అడ్వొకేట్ ఒగ్గు గవాస్కర్‌పై రౌడీషీట్ తెరవాలన్న పోలీసుల చర్యను వ్యతిరేకిస్తూ.. న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసనకు దిగారు. బార్ అసోసియేషన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. దీంతో గవాస్కర్‌పై రౌడీషీట్ వ్యవహారం పోలీసు చర్యకు పరిమితం కాకుండా న్యాయవాదులు - పోలీసుల మధ్య వివాదంగా మారింది.

అసలు వివాదానికి కేంద్రబిందువు అడ్వొకేట్ గవాస్కర్‌పై రౌడీషీట్ అంశమే. అయితే, 2021లో మంగళగిరిలో జరిగిన టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితులుగా ఉన్న 51 మందిపై రౌడీషీట్లు తెరవాలని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ జాబితాలో ఒగ్గు గవాస్కర్ పేరు కూడా ఉంది. ఆ కేసులో హత్యాయత్నం, దాడి, దొంగతనం, బెదిరింపులు, కుట్ర తదితర అభియోగాలు నమోదయ్యాయని పోలీసులు పేర్కొన్నారు.

అయితే ఇక్కడే మరో కోణం తెరపైకి వస్తోంది. గవాస్కర్‌పై గతంలోనే టీడీపీ కార్యాలయ దాడి కేసులో నిందితుడిగా చేర్చడాన్ని విజయవాడ బార్ అసోసియేషన్ వ్యతిరేకించింది. ఇప్పుడు అదే కేసు నేపథ్యంలో రౌడీషీట్ చర్యకు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పోలీసులు మాత్రం కేసులో ఉన్న ఆరోపణలు, దర్యాప్తులో లభించిన ఆధారాలు, నిందితులపై తీసుకుంటున్న చర్యలను తమ చర్యకు ప్రాతిపదికగా చూపుతున్నారు. ఇదే సమయంలో వైసీపీ వర్గాలు పోలీసుల చర్యను రాజకీయ కక్ష సాధింపుగా ఆరోపిస్తుండగా, పోలీసులు మాత్రం కేసుల్లో ప్రమేయమే ఆధారమని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే గవాస్కర్ వ్యవహారం కూడా మరింత సున్నితమైన అంశంగా మారింది.






# సీఐఎస్ఎఫ్ శిబిరంలో కాల్పుల కలకలం

**కరువా, సెప్టెంబర్ 29 :**

జమ్మూకశ్మీర్‌లోని కరువా జిల్లాలో ఉన్న సీఐఎస్ఎఫ్ శిబిరంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న ఓ సీఐఎస్ఎఫ్ జవాన్ తన సహచరులపై కాల్పులకు పాల్పడడంతో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన భద్రతా వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. బసోలి ప్రాంతంలోని శిబిరంలో జరిగిన ఈ సంఘటనపై అధికారులు అత్యంత ప్రాధాన్యంతో దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం శిబిరంలో విధులు నిర్వహిస్తున్న జవాన్ల మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం తీవ్ర ఆవేశానికి గురైన ఓ జవాన్ తన వద్ద ఉన్న ఆయుధంతో సహచరులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ కాల్పుల్లో నలుగురు సిబ్బంది అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పుల శబ్దం వినిపించగానే శిబిరంలోని ఇతర సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నిందిత జవాన్‌ను నిరాయుధుడిని చేసి అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# జలమండలి పేరుతో నకిలీ సందేశాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :**

జలమండలి పేరుతో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వినియోగదారులకు నకిలీ సందేశాలు పంపుతూ మోసాలకు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నట్లు జలమండలి వెల్లడించింది. మొబైల్ సందేశాలు, వాట్సాప్ ద్వారా నీటి బిల్లు చెల్లించలేదని లేదా మీటర్ వివరాలు నమోదు కాలేదని పేర్కొంటూ, వెంటనే స్పందించకపోతే నీటి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరిస్తూ సందేశాలు పంపుతున్నట్లు గుర్తించినట్లు తెలిపింది. ఈ సందేశాల్లో జలమండలి పేరు, గుర్తును ఉపయోగించి మరింత విశ్వసనీయంగా కనిపించేలా ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు. అందులో పేర్కొన్న ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచిస్తూ వినియోగదారులను మోసగించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఆ నంబర్లను సంప్రదించిన వారికి తదుపరి ప్రక్రియ పేరుతో అనుమానాస్పద దరఖాస్తులు పంపి వాటిని తమ మొబైల్‌లో ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఇలాంటి దరఖాస్తులు ఏర్పాటు చేసుకోవడం వల్ల వ్యక్తిగత, ఆర్థిక సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని జలమండలి హెచ్చరించింది. ఈ విధంగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలు, చెల్లింపు వ్యవస్థలకు సంబంధించిన వివరాలను సేకరించి ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఉందని పేర్కొంది.






# సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

**మెదక్, సెప్టెంబర్ 29 :**

మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ మైదానంలో మెదక్ ఉపవిభాగం షీ టీమ్స్ ఆధ్వర్యంలో యువత, స్థానిక ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, మహిళల భద్రత అంశాలపై ఈ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన కల్పించారు. సదస్సులో పాల్గొన్న అధికారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, రహస్య సంకేతాలను ఎవరికీ తెలియజేయరాదని, అనుమానాస్పద సందేశాలు లేదా లింకులను తెరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని అధికారులు హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు వాటి అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని వివరించారు. బాలలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు రూపొందించిన పోక్సో చట్టంపై కూడా అవగాహన కల్పించారు. పిల్లల భద్రతకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన రక్షణ, ఫిర్యాదు చేసే విధానం వంటి అంశాలను వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలికలపై జరిగే లైంగిక వేధింపులను నిరోధించడంలో షీ టీమ్స్ పాత్రను అధికారులు వివరించారు. వేధింపులకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 29 :**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, నిల్వ గది, భోజనశాల, వసతి గృహాలు, పారిశుధ్య పరిస్థితులు, మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై నేరుగా ఆరా తీసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. తనిఖీలో భాగంగా వంటశాలలో అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించారు. నిర్ణయించిన ఆహార పట్టిక ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆహార తయారీ ప్రక్రియలో పాటిస్తున్న జాగ్రత్తలు, నిల్వ విధానాలు, పరిశుభ్రత అంశాలపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న ఆహారం, రాగిజావ, అల్పాహారం, ప్రత్యేక ఆహార పదార్థాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రి, వసతి సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లు వంటి అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ తాజా, నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహార తయారీలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. ఆహార విషబాధ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటశాల్లో పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. వంటశాల, నిల్వ గదుల్లో బల్లులు, ఎలుకలు, ఇతర కీటకాలు ప్రవేశించకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు, పారిశుధ్యం, వసతి, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదన్నారు. అన్ని సదుపాయాలు సక్రమంగా అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణం కూడా అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకులాల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ స్వర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రా చర్యలతో ప్రజా భూములకు రక్షణ

**మేడ్చల్, సెప్టెంబర్ 29 :**

ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను పరిరక్షించేందుకు హైడ్రా చేపట్టిన చర్యలు ఫలితాన్నిస్తున్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం కుందన్‌పల్లి గ్రామ పరిధిలోని చాముండిపట్నం కాలనీలో ఆక్రమణలకు గురైన 7,200 గజాల స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి పరిష్కారం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల వివరాల ప్రకారం 1983లో రూపొందించిన లేఅవుట్‌లో పార్కు కోసం 6 వేల గజాలు, మార్కెట్ మరియు ఇతర ప్రజా అవసరాల కోసం రెండు ప్రాంతాల్లో చెరో 600 గజాల చొప్పున మొత్తం 1,200 గజాల స్థలాన్ని కేటాయించారు. అయితే కాలక్రమేణా కొందరు వ్యక్తులు ఈ స్థలాలను ఆక్రమించి ప్రీకాస్ట్ గోడలు నిర్మించడంతో పాటు ప్లాట్లుగా మార్చే ప్రయత్నాలు చేసినట్లు గుర్తించారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా అనుమతి ఇవ్వలేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. చాముండిపట్నం కాలనీ సాంస్కృతిక, సంక్షేమ సంఘం ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో మున్సిపల్, రెవెన్యూ శాఖలతో కలిసి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టారు. లేఅవుట్ రికార్డుల ఆధారంగా పార్కు, ప్రజావసరాల కోసం కేటాయించిన భూములను గుర్తించి ఆక్రమణలను తొలగించా రు. అనంతరం ఆ భూములు హైడ్రా పరిరక్షిత స్థలాలని సూచించే బోర్డులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ నిర్మించారు. మరోవైపు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని సాకి చెరువు ఆక్రమణలను అరికట్టేందుకు కూడా హైడ్రా చర్యలు చేపట్టింది. సుమారు వంద ఎకరాలకు పైగా విస్తరించిన ఈ చెరువులో మట్టిని పోసి ఆక్రమణలు జరుగుతున్నాయని ఇరిగేషన్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా చెరువు పరిధిలో సుమారు కిలోమీటరు మేర ఫెన్సింగ్ ఏర్పాటు చేసి మట్టి తరలింపును అడ్డుకుంది. చెరువు పరిరక్షణకు చేపట్టిన చర్యలతో పరిసర ప్రాంతాల ప్రజలు హైడ్రాకు కృతజ్ఞతలు తెలిపారు.




# మస్కట్‌లో చిక్కుకున్న మహిళకు అండగా కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 :**

ఒమన్‌లోని మస్కట్ నగరంలో చిక్కుకుపోయిన ఓ మహిళను స్వదేశానికి రప్పించేందుకు సహకరించాలని కోరుతూ కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువకుడు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిశాడు. తన తల్లి ఏడాదిగా విదేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆమెను భారతదేశానికి తీసుకురావడంలో సహాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాద్ గ్రామానికి చెందిన తుప్పుడు లక్ష్మి కుటుంబ పోషణ కోసం ఏడాది క్రితం మస్కట్‌కు వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటి పనుల కోసం వెళ్లిన ఆమెకు కొంతకాలం ఉపాధి కల్పించినప్పటికీ, అనంతరం జీతం ఇవ్వకుండా వేధింపులకు గురిచేశారని పేర్కొన్నారు. పరిస్థితి విషమించడంతో తన కుమారుడు రాజుకు ఫోన్ ద్వారా విషయం తెలియజేసినట్లు తెలిపారు. తన తల్లి పరిస్థితిపై ఆందోళన చెందిన రాజు ఆమెను స్వదేశానికి రావాలని కోరినట్లు సమాచారం. అనంతరం ఆమెతో సంబంధాలు తెగిపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గుర య్యారు. వివిధ మార్గాల ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరి ష్కారం లభించలేదని రాజు తెలిపాడు. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమం ద్వారా తన సమస్యను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లిన రాజును తెలంగాణ భవన్‌కు ఆహ్వానించి కేటీఆర్ మాట్లాడినట్లు వెల్లడించారు. రాజు నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం ఒమన్‌లోని ప్రవాస భారతీ యుల ప్రతినిధులతో సంప్రదిం పులు జరపాలని సూచిం చినట్లు సమాచారం. లక్ష్మి సురక్షితంగా స్వదేశానికి చేరుకు నేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రతినిధులను కేటీఆర్ కోరినట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి తగిన సహకారం అందిస్తామని, ఆందోళన చెందవద్దని రాజుకు భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. తన సమస్యను విన్న వెంటనే స్పందించిన కేటీఆర్‌కు రాజు కృతజ్ఞతలు తెలిపాడు. తల్లి సురక్షితంగా స్వదేశానికి చేరు కోవాలని కుటుంబ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన ప్రవాస కార్మికులు ఎదుర్కొనే



సమస్యలపై మరోసారి చర్చకు దారి తీసింది.

# ఈవీఎంలు, ఓటర్ల జాబితాలపై రాహుల్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 :**

దేశంలో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఈవీఎంలు, ఓటర్ల జాబితాల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వీధుల నుంచి పార్లమెంట్ వరకు పోరాటం కొనసాగించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో మంగళవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో రెండు రకాల 'మ్యాచ్‌ఫిక్సింగ్' జరుగుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒకటి ఈవీఎంలకు సంబంధించినదైతే, మరొకటి ఓటర్ల జాబితాల్లో ఉద్దేశపూర్వక మార్పుల రూపంలో జరుగుతోందని పేర్కొన్నారు. గత ఎన్నికల ప్రక్రియపై తమ పార్టీ పలుమార్లు సందేహాలు వ్యక్తం చేసిందని, ఎన్నికల పారదర్శకతపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల స్వరానికి తగిన ప్రాధాన్యం లభించడం లేదని కాంగ్రెస్ భావిస్తోందని రాహుల్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసాన్ని




కాపాడడం అత్యంత అవసరమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను గుర్తు చేస్తూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం మరోసారి సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కూడా కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ముసాయిదా జాబితాల నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించబడ్డాయని పార్టీ ఆరోపిస్తోంది. ఓటర్ల చేర్పులు, తొలగింపులు, దరఖాస్తుల పరిశీలన వంటి అంశాల్లో పారదర్శకత ఉండాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఇదే సమయంలో ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తూ స్పష్టీకరణ ఇచ్చింది. ఓటర్ల జాబితాలకు సంబంధించిన నిర్ణయాలు, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలు ఎన్నికల కమిషన్‌లోని ముగ్గురు కమిషనర్ల ఆమోదంతోనే అమలవుతున్నాయని పేర్కొంది. కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలు, ప్రశ్నలు రావడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని ఎన్నికల సంఘం వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ అంశం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు పారదర్శకత, స్పష్టత అవసరమని వివిధ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.




## ప్రభాస్ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస భారీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న 'ఫౌజీ' విడుదల వాయిదా పడటంతో.. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్' ముందుగా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలపై టాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. 'ఫౌజీ' డిసెంబరు 3, 2026న విడుదల కావాల్సి ఉండగా.. తాజాగా ఆ తేదీ నుంచి వాయిదా పడినట్లు నిర్మాతలు ప్రకటించారు. కొత్త విడుదల తేదీని ఇంకా వెల్లడించలేదు.

## డింపుల్ హాయతి డెడికేషన్

విక్టరీ వెంకటేశ్ హీరోగా తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం'పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్ర ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. తాజాగా విడుదలైన 'నారాయణమ్మ' పాటలో నటి డింపుల్ హాయతి డ్యాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుండగా.. ఈ పాట కోసం ఆమె చూపిన అంకితభావంపై దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. 'నారాయణమ్మ' జానపద శైలిలో సాగే ఉత్సాహభరితమైన గీతంగా రూపొందింది. ఇందులో డింపుల్ హాయతి తన నృత్యంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాట చిత్రీకరణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా.. సన్నివేశాలు, నృత్య భంగిమలు పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు ఆమె రిహార్సల్స్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది. పాట విడుదల కార్యక్రమంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ డింపుల్ హాయతి అంకితభావాన్ని ప్రశంసించారు. ఓ నటిగా పాత్రకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో ఆమె చూపిన కష్టం తెలియజేస్తోందని అభినందించినట్లు సమాచారం. డింపుల్ నృత్యం, తెరపై ఆమె చూపించిన ఉత్సాహాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.

### సినిమాలోనూ అవకాశం?

డింపుల్ హాయతిని కేవలం ప్రత్యేక గీతాల్లో కాకుండా సినిమాల్లోనూ చూడాలని ఉందంటూ త్రివిక్రమ్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని పెంచాయి. దీంతో భవిష్యత్తులో తన దర్శకత్వంలో తెరకెక్కే చిత్రంలో డింపుల్‌కు అవకాశం దక్కవచ్చనే చర్చ మొదలైంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.





## 16 ఏళ్లకే ఇంటి నుంచి బయటకు.. శోభిత ఆసక్తికర వ్యాఖ్యలు

అక్కినేని కోడలు, నటి శోభిత ధూళిపాళ తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విష యాల ను వెల్లడించారు. తెనాలికి చెందిన ఆమె తెలుగు సినిమాలతో పాటు హిందీ చిత్రాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు న్నారు. నాగచైతన్యతో ప్రేమ, అనం తరం వివాహంతో తెలుగు ప్రేక్షకు లకు మరింత చేరువయ్యారు. తాజా గా ఓ ఇంట ర్వ్యూలో తన చిన్ననాటి నిర్ణయా లు, సినీ రంగంలోకి వచ్చిన విధానం గురించి ఆమె మాట్లాడా రు. 16 ఏళ్లకే వైజాగ్ నుంచి రైలు ప్రయాణం తనకు 16 ఏళ్ల వయసు ఉ న్నప్పుడే వైజాగ్ నుంచి బ్యాగ్ సర్దుకుని కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కినట్లు శోభిత తెలిపారు. భవిష్య త్తులో ఏం జరుగుతుందో స్పష్టంగా తెలియకపోయినా.. జీవి తంలో ఎదురయ్యే పరిస్థి తులను ధైర్యంగా ఎదుర్కోవాలని అప్పుడే నిర్ణయించు కున్నానని చెప్పారు. మోడలింగ్, నటనపై ఉన్న ఆసక్తి తో చిన్న వయ సులోనే సొంత ఊరి ని వదిలి కొత్త ప్రయాణాన్ని ప్రారం భించినట్లు తెలిపారు.



తల్లిగా మారిన తర్వాత ఎదురైన అనుభవాల గురించి బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కుమారుడు నీర్‌ను ఇంట్లో వదిలి తొలిసారి పని కోసం ప్రయాణించినప్పుడు తీవ్ర అపరాధ భావనకు గురయ్యానని తెలిపారు. ప్రసవం తర్వాత చాలా నెలల పాటు కుమారుడితోనే ఉన్నానని పరిణీతి చెప్పారు. తొలిసారి బిడ్డకు దూరంగా ప్రయాణిస్తున్న సమయంలో విమానంలో దాదాపు మూడు గంటల పాటు ఏడుస్తూనే ఉన్నానని వెల్లడించారు.

## 'ధర్మన్'లో రామ్ పోతినేని..

సూపర్‌స్టార్ రజినీకాంత్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని అభిమానులను ఆకట్టుకునే వార్త ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. రజినీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'ధర్మన్'లో రామ్ పోతినేని కూడా నటిస్తున్నారనే ప్రచారం కొంతకాలంగా జరుగుతోంది. ఇప్పటివరకు దీనిపై అధికారిక ప్రకటన లేకపోయినా.. తాజాగా హీరోయిన్ రాశీ ఖన్నా పంచుకున్న ఓ ఫొటో ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. 'ధర్మన్' మైసూర్ షెడ్యూల్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను రాశీ ఖన్నా సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. అందులో రజినీకాంత్, రాశీ ఖన్నాతో పాటు రామ్ పోతినేని కూడా కనిపించారు. అయితే ఆ ఫొటోను కొద్దిసేపటికే తొలగించినట్లు తెలుస్తోంది.



Apublished by **KALIDINDI SUMALATHA**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of RS USAR PUBLICATIONS, 1ST FLOOR, H.NO. 59-5-7, PALLAVI APARTMENTS, ITI COLLEGE ROAD, OPP MRF SHOW ROOM, VIJAYAWADA, N T R, ANDHRA PRADESH - 520008 edited by **RAGHURAMA RAJU KALIDINDI** and printed by **KALIDINDI SUMALATHA** at KING DIGITAL OFFSET PRINTERS, 24 11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA 4TH LINE, MAHALAKSHMIGUDI NEAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003. PRGI NO: APTEL/26/A7657, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467